నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

ఆదివారం 12 నవంబర్ 2023 | SIDDIPET | పేజీలు : 12
SUNDAY, NOVEMBER 12, 2023 | | PAGES




రాయపోల్ మండలం ఎల్కల్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్, చిత్రంలో కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు పృథ్వీరెడ్డి

# ఆలోచించి ఓటేయాలి

**బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 24గంటల కరెంట్ ఇవ్వడం లేదు..**

- చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి మానవత్వం లేదు
- అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటు
- మాటలతో ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు
- మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్
- బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా రాయపోల్‌లో ఎన్నికల ప్రచారం
- బోనాలతో స్వాగతం పలికిన మహిళలు
- గ్రామ గ్రామాన ప్రజల నీరాజనం

**ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసే** ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్ పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఆయన తనయుడు కొత్త పృథ్వీరెడ్డితో కలిసి శనివారం రాయపోల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌హుస్సేన్ మాట్లాడుతూ.. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో చేయలేని అభివృద్ధిని కేవలం తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు 24గంటల విద్యుత్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మూడు గంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ కావాలా.. 24 గంటలు కరెంట్ ఇస్తున్న బీఆర్‌ఎస్ కావాలా ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు సీఎం కుర్చీకోసం పాకులాడటం తప్పా ప్రజా సమస్యలు పట్టవని ఆయన విమర్శించారు.

*– రాయపోల్, నవంబర్ 11*



పుల్లూరులో ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డికి అందజేస్తున్న యాదవ సంఘం సభ్యులు

# మంత్రికే మామద్దతు

## కారుకే ఓటేస్తాం.. హరీశన్నను గెలిపించుకుంటాం

**సిద్దిపేట నియోజకవర్గ ప్రజలు** మంత్రి హరీశ్‌రావుకు జైకొడుతున్నారు. కులం, మతం తేడాలేకుండా ప్రజలందరూ ఆయనకు మద్దతు తెలుపుతున్నారు. శనివారం పుల్లూరు, బండచెర్ల పల్లి, చిన్నగుండవెల్లి గ్రామాల ప్రజలు హరీశ్‌రావుకు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డికి తీర్మాన పత్రాలు అందజేశారు. తమకు అన్నివిధాలుగా అండగా ఉంటున్న మంత్రిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు. బీఆర్‌ఎస్ పాలనలోనే తమకు మేలు జరిగిందని వారు పేర్కొన్నారు. *– సిద్దిపేట రూరల్, నవంబర్ 11*

- బండచెర్లపల్లి, చిన్నగుండవెల్లి పుల్లూరు గ్రామాల్లో ఏకగ్రీవ తీర్మానం
- సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డికి తీర్మాన పత్రాన్ని అందజేసిన కులసంఘాల సభ్యులు
- సిద్దిపేట రూరల్ మండలంలో మంత్రి హరీశ్‌రావుకు పెరుగుతున్న మద్దతు

12



రాయపోల్ మండలం బేగంపేటలో ప్రచారానికి హాజరైన ప్రజలు



బెజ్జంకి మండలం పోతారం రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

12

# కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే

కాంగ్రెస్ హయాంలో కరువు కాటకాలు, కరెంట్ కష్టాలు

- బీఆర్‌ఎస్ పాలనలో బంగారు పంటలు
- దేశంలోనే ఆదర్శం తెలంగాణ
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- బెజ్జంకి మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం
- పెద్ద ఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు
- గ్రామగ్రామాన ప్రజల నీరాజనం
- రోడ్ షోకు అపూర్వ స్పందన



- గజ్వేల్‌లో అత్యధికంగా 154, దుబ్బాకలో అత్యల్పంగా 38
- ఈనెల 13న పరిశీలన
- 15 వరకు ఉపసంహరణకు గడువు

# గజ్వేల్ టాప్

## నామినేషన్లు సమాప్తం

- చివరి రోజు అధికంగా దాఖలు

12

**అసెంబ్లీ ఎన్నికల కోసం** నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. జిల్లాలోని దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో మొత్తం 224 మంది అభ్యర్థులు.. 320 నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు కావడం విశేషం. సోమవారం నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. బరిలో నుంచి తప్పుకోవాలనుకుంటున్న వారికి ఈనెల 15 వరకు ఉపసంహరణ గడువు ఉంది. అదే రోజు అభ్యర్థుల తుది జాబితా వెల్లడి కానున్నది. ఆ తర్వాత ప్రచారం మరింత ఊపందుకోనున్నది.

*– సిద్దిపేట అర్బన్, నవంబర్ 11*

